



## క్రిస్టమస్ కానుక

మర్నాడు క్రిస్టమస్ పండుగ. ఆనాడు పాశ్చాత్యులంతా ఆనందముతో పండుగ చేసుకుంటారు. ఎంతలాంటి దంపతులైనా ఆనాడు అన్యోన్య ప్రేమతో ఒకరికొకరు కానుకల నిచ్చుకొని ఆటపాటలతో ఆ రోజల్లా ఆనందంతో గడుపుతారు. గతించిన క్రిస్మస్ పండుగుల్లో ఓ యేడు డబ్బు లేకపోవడం! ఒక సంవత్సరం భార్యకు అస్వస్థత! ఇలా ప్రతి సంవత్సరం ఏదో ఒక ఆటంకం రావడంచేత జాన్ ఇప్పటి కొక సంవత్సరం కూడ అందరిలాగ ఆనందించలేకపోయాడు. పోనీ ఈ సంవత్సరం ఏ ఆటంకంలేదు కదా యని పండుగ చేసుకోవడానికి జాన్ నిశ్చయించాడు. మర్నాటికి కావలసిన సామానులన్నీ కొనడానికి బజారుకు వెళ్లాడు! కాని దగ్గర డబ్బువుంటేగా కొనడానికి? అప్పుడు చేతినున్న రిస్టువాచీ తీశాడు. దానికి చిరిగిపోతూ పాతబడియున్న తోలుబెల్టు తీసిపారవేసి వాచీని ఏభై షిల్లింగుల కమ్మేశాడు. ఆ వచ్చిన సొమ్ములో కొంత భాగంపెట్టి తన భార్యకు జడపిన్నుకొని కానుకగా తీసికొనివెళ్లాడు. ఈ సంగతి అతనిభార్యకు తెలియదు. ఆమె కూడ యితనివలెనే మర్నాడు క్రిస్టమస్ పండుగచేసితీరాలని నిశ్చయించుకొని సామాను కొనడానికి బజారుకు వెళ్లింది కాని ఆమెవద్దకూడ డబ్బులేదు. వెంటనే ఆమె శిరోజాలను ఒక సవరాల వర్తకున కమ్మి ఏభై షిల్లింగులు సంపాదించింది. ఆసొమ్ములో కొంత భాగముతో చాలా కాలము నుండీ తన భర్త రిస్టువాచీకి తోలుబెల్టు కట్టుకుంటున్నాడు కదా యని విచారించి బంగారు వాచీగొలుసు కానుకగా తీసికొనివెళ్లింది.

మర్నాడు భార్యా భర్త లిరువురు చర్చిలో కలుసుకున్నారు. క్రాపింగుతో వున్న భార్యను చూచి జాన్ ఆశ్చర్య పడ్డాడు.

"నావాచీని అమ్మి నీకోసమే ఈజడపిన్ను తెచ్చాను మై డార్లింగ్!" అని అన్నాడు నిట్టూర్పుతో.

"నా శిరోజాల నమ్మి మీకోసమే ఈ వాచీగొలుసు తెచ్చాను! మై మాస్టర్!" అంది తలదించుకొని అతని భార్య.

పంతుల కృష్ణారావు.

* * *

## టి. టి. సి. గారి తెల్ల మొహం

అవి గుంటూరులో చదువుకొనే రోజులు. సినిమా చూడాలంటె బెజవాడ వెళ్లేవాడిని టిక్కెట్టు కర్చు లేదుగదా అని. "జుగును" చూద్దామని బయలుదేరా విజయవాడకి. కర్మవశాత్తు ఆరోజున 3 వ తరగతి టికెట్టు కొన్నా. ఇంటర్ క్లాసులో కూర్చుని చిత్రగుప్త చదువుతున్నాను. నంబూరుస్టేషనులో టి.టి.సి.గారు చెకింగుకువచ్చారు. నా టికెట్టు చూసి ఎక్సెస్ కట్టమన్నాడు. బెజవాడస్టేషనులో యిస్తానండి అని మనవిచేసా. టికెట్టు తీసుకుని వెళ్లిపోయాడు యెక్కడికి పోతాడనే ధీమాతో? మంగళగిరిలో ఆ కంపార్టుమెంటు దిగి మూడవ తరగతి పెట్టికి వెళ్లాను. బెజవాడలో దిగి బ్రాడ్‌గేజిగేటులోంచి చల్లగా బ్రిడ్జియెక్కాను. పాపం టి. టి. సి. గారు నాకోసరమని ఇంటర్‌పెట్టె దగ్గర కాసారు. పైనుంచి చప్పట్లుకొట్టేసరికి పాపం తెల్లబోయ్ చూచి బుర్ర పంచుకు టీస్టాలుకు నడిచాడు.

పోకల వెంకటేశ్వరరావు.

* * *

## మొగ ప్రియురాలు!

వేసంగి శెలవులు ఇక్కడే గడపమని అత్తయ్యా ఆహ్వానించటంచే (ఆహ్వానించటం యేమిటి లెండి, ఆజ్ఞాపించటం అనడం మంచిది) వాళ్ల వూరు వెళ్లాను. కాని మద్రాసు రుచులు మరిగిన మాబోటి రఖాలకు పల్లెకొంప లెలా నచ్చుతాయ్? ఓవారంరోజులు కాలాన్ని చంపటానికే చాలకష్టమనిపించి జండా ఎత్తేయడానికి సమకట్టాను. కాని మా అత్తయ్య "ఆపాడు మద్రాసు వెధవ హొటలు మెతుకులు తిని పడివుండకపోతే, ఇక్కడ వుంటం మంచిది కాదేమిటి?" అంది. ఎవరైనా నచ్చచెప్పవచ్చు కాని, మా అత్తయ్యాను నమ్మించటం మహాకష్టం. 'వెళ్లి సెకండ్ఇయర్ బుక్కులు చదువుకోవాలి అత్తయ్యా!' అని బొంకి 'నీ ఇష్టంవచ్చినట్టు అఘోరించు!' అని ఆమెచేత చీవాట్లుతిని బయలుదేరాను. వెళ్లేటప్పుడు 'అత్తయ్యా! నాకొచ్చే పుత్తరాలు రీ డైరక్టు చెయ్యి!' అని చెప్పి వచ్చేశాను.

ఆరోజు కులాసాగా 'చిత్రగుప్త' చదువుకొంటుంటే అత్తయ్యాదగ్గర్నించి వెంటనే బయలుదేరి రావలసిందని